
# హలో... మీ అమ్మాయి కాపురం బాగుపడింది



నల్లబాటి రాఘవేంద్రరావు

"హలో... రాజయ్యా... నేవిన్నది నిజమేనా? మీ అమ్మాయి కాపురం పాడయిపోయిందటగా...."

"మాట్లాడేది రాజయ్యగారి అమ్మాయిని మీరెవరు?"

"నువ్వా తల్లీ.... నేనమ్మా మీ ఎదురింటి రామకోటిని. వ్యాపారంలో మీ నాన్నకూ నాకు చెడిపోయినా పాత అనుబంధంతో పలకరిస్తున్నానమ్మా. రాత్రి పెళ్ళి పీటలమీదే మగ పెళ్లివారు చిందులేసుకుంటూ వెళ్ళిపోవటం... నేనంతా కిటికీలోంచి చూస్తూనే ఉన్నాను. చెడిపోయిన సంబంధం కుదుటపడాలంటే పుష్కరాలు దాటుతాయమ్మామరి.... ఈ విషయం... మీ నాన్నకు...."

ప్రియ రిసీవర్ క్రిందపెట్టేసింది.

"ఎవరమ్మా అతను?" ప్రియ తండ్రి రాజయ్య అడిగాడు. అతని వెనుకగా అతని భార్య రుక్మిణమ్మ లోపల్నుంచి వచ్చింది.

"రామకోటి"

"దుర్మార్గుడు. అవకాశం. దొరికింది కదాని ఇన్సల్ట్ చేస్తున్నాడు. ఉదయం కూడా ఫోన్ చేసి ఎగతాళిగా మాట్లాడాడు.


"నాన్నా.... అమ్మా....., నేనొక నిర్ణయానికి వచ్చాను. మా అత్తారిల్లు వైజాగ్ వెళ్ళిపోతున్నాను. రామకోటి లాంటి కాకులు కూసాయని కాదు, మగపెళ్ళివారు రాత్రి 'రెండు రోజుల్లో కాపురానికి నియంత నీవు రాకపోతే.... మా అబ్బాయితో కాపురం చేయనివ్వం' అని బెదిరించారని భయపడీ కాదు. నా స్థానం ఆలోచించుకున్నాను. నా కాపురం కుదుటపడితే మీ బిడ్డగా వస్తాను. లేదంటే ఇవే చివరి చూపులు."

ప్రియ జవాబు కోసం ఎదురు చూడకుండా సూట్ కేస్ సర్దుకొని అందరికీ వీడ్కోలు చెప్పి అడ్రస్ తీసుకొని రైల్వే స్టేషన్ చేరింది. ప్రియను ఆమె తమ్ముడు చంటి రైలెక్కించాడు.

* * *

నెల్ల గడిచింది.....

"ప్రియ స్నేహితురాలు లల్లీ చెప్పిన మాటలన్నీ నిజమేనంటావా? మన ప్రియ



## ప్రేమా? పెళ్ళా?

అభిషేక్‌దీ కరిష్మాది రానురాను ప్రగాఢమయిన ప్రేమానుబంధంగా మారిపోయింది. ఎవరు విడదీసినా విడిపోని బంధం మనది అంటోంది కరిష్మా.

ముందు కెరీర్ తర్వాతే ప్రేమా గీమా అంటున్నారు అభిషేక్ పేరెంట్స్.

ముందే ప్రేమ.... ప్రేమ ఫలిస్తే కెరీర్‌ని గురించి ఆలోచిస్తాం అంటున్నారీ యువజంట.

(ఇంతకీ ప్రేమా? పెళ్ళా?)

పెళ్ళయిన ఈ నెల రోజుల్లో మరీ అంతలా మారిపోయుంటుంది? చూడ్డానికెళ్ళిన లల్లీ దగ్గర తన తల్లిదండ్రులమయిన మనల్ని అత్తవారిముందే.... అంతలా తిడుతుందా? తన అన్నదమ్ములు, అక్కల గురించి ఈసడింపుగా వాళ్ళకి చెప్తుందా? నా కూతురు బంగారం. దాని ప్రవర్తన ఇలా మారిందంటే నమ్మలేకపోతున్నాను. ఏదైనా మన చంటి వచ్చేవరకు అక్కడి విషయాలు చెప్పేవరకు.... నాకు చాలా కంగారుగా ఉంది." వాలు కుర్చీలో కూర్చున్న రాజయ్య మాటలవి. అతనికెదురుగా కాఫీ పలహారాలు అలాగే ఉండిపోయాయి ఎప్పట్నించో, బి.పి. ఎక్కువైపోయినట్లు ఉంది.... ఆయన పరిస్థితి కాస్సేపట్లో చంటి వస్తాడని అతను ఎదురు చూస్తున్నాడు.

కన్నకూతురు ప్రవర్తన అర్థంకాక ఆలోచిస్తూ ఉండిపోయింది.... రాజయ్య భార్య..... రుక్మిణమ్మ..... ఒక మూలగా కూర్చొని.

రాత్రి బాగా పొద్దు పోయాక చంటివచ్చాడు. సూట్‌కేస్ పక్కన పడేసి ఏడుస్తూ కూర్చుండిపోయాడు. విషయం అర్థం కాని రాజయ్య రుక్మిణమ్మలు 'ఏం జరిగిందిరా' అక్కగారి ఇంటి దగ్గర" అని కంగారుగా అడిగారు. ఎంతకీ చంటి చెప్పకపోయేసరికి.... "ఏరా.... అక్కను తీసుకొచ్చేద్దామా? ఆ ఏడుపేమిటి? అసలక్కడేం జరిగిందో చెప్పు" అని గద్దించారు. బైటకు వెళ్ళిన చంటి అన్నా వదినలు కూడా అప్పుడే వచ్చి చంటి చెప్ప బోయే విషయం గురించి ఆదుర్దాగా వినసాగారు.

"నాన్నా.... ప్రియక్క మనది కాదిప్పుడు. వాళ్ళ మనిషైపోయింది." అంటూ మళ్ళీ ఏడుపు మొదలెట్టాడు.

"అసలు విషయం చెప్పరా వివరంగా. నువ్వు అక్కగారి ఊరు ఎన్ని గంటల కెళ్ళావు? అక్కను పంపమని వాళ్ళనడిగేవా లేదా అసలు?"

"ఉదయం 7 గంటలకల్లా వైజాగ్ వెళ్ళిపోయాను. ఎడ్రస్ తెలుసుకొని ఆటో మీద అక్కగారింటికి వెళ్ళాను. కాలింగ్ బెల్ నొక్కాను. అక్కే వచ్చి తలుపు తీసింది. నేను నవ్వుతుంటే అక్క సీరియస్‌గా ముఖం పెట్టుకొని లోపల కెళ్ళిపోయింది. టీ తెస్తుందేమోనని చూసాను. ఎంతకూ బైటకు రాలేదు. బావగారు మెట్లు దిగి వచ్చి నన్ను గమనించి మాట్లాడకుండా స్కూటర్ స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయారు. అక్కా వాళ్ళ అత్త మామలు నన్నొక పురుగును చూసినట్టు చూసారు. అక్కను పంపమని ఇంకేమడగను నాన్నా. పని మనిషిని పిలిచి పళ్ళు, స్వీట్లు అక్కకిమ్మని ఇచ్చాను. లోపలకు పట్టుకెళ్ళి తిరిగి తెచ్చి ఇచ్చేసింది. అవి వాళ్ళు తీసుకోరట అక్క నాకు మళ్ళీ కనబడలేదసలు." "అమ్మా, అక్క లోపల్నుండి మనల్నందర్నీ తిడుతుంది. నాకు బాగా వినిపించింది. అక్కిప్పుడు లక్షాధికారి. మనింటికి రాదిక. అక్కను చూడకుండా నేనుండలేను." చెప్పి చంటి బావురుమని ఏడ్చేసాడు.... మంచం మీద దొర్లుతూ.... అందరూ కలసి చంటిని ఊరుకోబెట్టలేక పోయారు.

ఫోన్ రింగ్ అయింది. రాజయ్య రిసీవర్ అందుకున్నాడు.

"హలో...."

"ఆయ్...! నమస్కారమండి బాబు...."

"ఎవరు మీరు?"

"నా పేరు 'నంగి' అడ్డరసు సెపుతాను రాసుకోండి. ఇవరాలు అడక్కండి. "పి. దామోదరం గారు.... బి.ఎ.బిఎల్లు.... శివాలయం ఈది.... వాడ్రేవు వారి సందు కాడ' ఆయ్... ఇడాకులు ఇప్పించడంలో ఈయనగోరు మనోళ్ళందరికీ ఎరుకేనండి. ఆయ్... మీ అమ్మాయి కాపురం పాడైపోనాది గందా. రాసుకున్నారండీ అడ్డరసు మీకు ఉపయోగపడతాదని సెప్పినానండి."

"షటప్.... అసలు నువ్వెవరు?"


"ఆయ్.... మీ మాజీ పార్టనరు.... మీ ఎదురింటి రామకోటి గారి పని మడిసినండి. ఆయన నా పక్కనున్నారండి. ఫోన్ సెయ్యమన్నారండి. నాకేం తెలీదండి బాబు.... ఫోన్ ఎట్టేత్తున్నానండి.... నా పేరు 'నంగి' అండి.... ఉంటానండి.... ఆయ్....."

"స్కాండ్రల్... రామకోటి కాదు... వాడు 'రావణ కోటి' అవకాశం దొరికిందని ఎక్కిరిస్తున్నాడు."

✻ ✻ ✻

మరో రెండు నెలలు గడిచాక, రాజయ్య పెద్ద కొడుకు సంతోషం.... అతని భార్య కస్తూరి బయల్దేరారు. సంతోషం చెల్లెలు ఇల్లుచేరి తలుపు

**(50వ పేజీ చూడండి)**



## హలో... మా అమ్మాయి కాపురం బాగుపడింది

(47వ పేజీ తరువాయి)

తీపిచ చెల్లెలు ప్రియను చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైపోయాడు.

ఎర్రంచు వెండిజరీ తిక్ స్నఫ్ కలర్ ఖరీదైన పట్టుచీర. తలనిండా మల్లెలు... వెలలేని విలువైన బంగారు ఆభరణాలతో ప్రియ పుత్తడిబొమ్మలా కనిపించింది సంతోషానికి.

"చెల్లెమ్మా" పిలుద్దామని ఆగిపోయాడు.

ప్రియ వచ్చిన ఇద్దరివైపూ గుడ్లురిమినట్లు చూసి విసురుగా లోపలకెళ్ళిపోయింది. సంతోషం - కస్తూరి అడుగులు లోపలకు పడలేదు. అప్పుడే బైట నుండి వచ్చిన ప్రియ భర్త మోటారు సైకిల్ దిగి "హలో మీరు మా ప్రియ బంధువులనుకుంటాను." అంటూ జవాబు కోసం ఎదురు చూడకుండా 'విజిల్' వేసుకుంటూ లోపలికెళ్ళిపోయాడు.

లోపల్నుండి వచ్చిన ప్రియ అత్తమామలు "మా ప్రియతాలూకు చుట్టాలా?! ఇక్కడ అమ్మాయి బాగానే ఉంది. ఏదైనా చెప్పమంటారా. మేం గుడికెళ్ళే పని పెట్టుకున్నాం. ఈ ఊర్లో మీరెన్ని రోజులుంటారు. మరోసారి వచ్చినపుడు కలవండి." అంటూ లోపలకెళ్ళిపోయారు.

సంతోషం, కస్తూరిల అడుగులు గడపదాటి లోపల పడలేదు. పదునైన గొడ్డలి ఉంటే తన తల కసుక్కున నరికేసుకోవాలనుకున్నాడు..... సంతోషం. అర్ధగంట అలాగే నిలబడ్డారిద్దరూ. లోపల్నుండి మరెవరూ బైటకు రాలేదు. కాస్సేపటికి టీ.వి మోత వినబడింది. ఆ తర్వాత ప్రియ మాటలు.

"అత్తయ్యగారూ మా వాళ్ళు చాలా అమర్యాదస్తులు.... అసమర్థులు. ఆ భగవంతుడు నన్నా ఇంట్లో ఎందుకు పుట్టించాడో నాకే తెలియదు. పెళ్ళయి ఇక్కడకు వచ్చాక నా మనసు కాస్తంత కుదుట పడిందంటే నమ్మండి. అసలు పెళ్లిలో మిమ్మల్నన్ని మాటలనడానికి వాళ్ళకెన్ని గుండెలు? చెయ్యవలసిన మర్యాదలు కొంచెమైనా బాగా చేసారా? పెళ్ళి ప్రతీరోజూ వస్తుందా? వాళ్ళకు బుద్దుండొద్దూ. ఆ సమయంలో వాళ్ళ మీద నాకు చాలా కోపం వచ్చింది. పెళ్ళిలో ఏం అడగగలను చెప్పండి. ఇప్పుడైతేనా పట్టుకు దులిపేస్తాను. కన్నంత మాత్రాన తల్లిదండ్రులైపోతారా.... వాళ్ళు నన్ను చూసింది పద్దెనిమిదేళ్ళు.... మీరు నన్ను చూసేది....!? ఆ మాత్రం ఇంగితం వాళ్ళకు లేదు. ఇక నాకు ఆ ఇంటికి వెళ్ళాలనిపించటం లేదు బాబు. వాళ్ళిక్కడకొచ్చినా మాట్లాడాలనిపించటం లేదు. పెళ్ళిలో ఆ రోజు జరిగిన సంఘటనలు బట్టి 'మీ గడప ప్రాణం ఉండగా ఇక తొక్కం' అంటూ మీరందరూ సీరియస్‌గా అనేసి వచ్చేసారు. నేనూ ఇప్పుడు అదే అంటున్నాను 'ఆ గడప ఇక తొక్కనుగాక తొక్కను."

"ప్రియా.... నా చెల్లెమ్మా...." ఆకాశం అంతా ముక్కలైపోయి భూమ్మీద అప్పడం ముక్కల్లా పడిపోయేలా అరవాలనుకున్నాడు.... సంతోషం.... కాని అసమర్థుడైపోయి ఇంటికి తిరిగి వెళ్ళిపోయి విషయం తల్లిదండ్రులకు చెప్పాడు.

అప్పుడే ఫోన్ పోటీగా పొలికేక వేస్తున్నట్టుగా రింగ్ అయింది.

ఈసారి రిసీవర్ రాజయ్య అందుకున్నాడు.

"హలో.... రుక్మిణమ్మా, చెల్లెమ్మా. నేను.... మీ ఎదురింటి రామకోటిని మాట్లాడుతున్నాను. వ్యాపారంలో మీ ఆయన రాజయ్య నాకు శత్రువైనా కష్టంలో ఆదుకునే మనస్తత్వం నాది. మీ ఆయనకు తొందరలో హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే చాలా టెన్షన్‌లో ఉన్నాడు కదా. అలా వస్తే నువ్వేం గాబరా పడకమ్మా. కాకితో కబురెట్టేస్తే కారేసుకొస్తాను. సహాయం చేస్తాను. చూడమ్మా..... ఆ రోజు.... పెళ్ళి రోజు మగపెళ్ళివారు నా ఇంటికసలు రాలేదు. నేనేమీ చాడీలు చెప్పలేదు. ఇది నిజం. మీ వియ్యపు సంబంధం పాడవడానికి నాదేం బాధ్యత లేదు. నువ్వు నన్ను తప్పుగా భావించవద్దు. ఏమిటీ...... వినేది నువ్వేనా. నీ మౌనాన్ని బట్టి 'నువ్వే' అనిపిస్తుందమ్మా.... ఉంటాను."

"అవకాశవాది.... నీచుడు..." తిట్టుకుంటూ రాజయ్య మౌనంగా ఉండిపోయాడు.

* * *

ఆ తర్వాత....

ఏడెనిమిది నెలల పాటు ఎవరో ఒకరు ప్రియ ఇంటికి వస్తూనే ఉన్నారు. ప్రియ మాత్రం ఎవరి రాకనూ ఇష్టపడటం లేదు. 'తనను మరచిపొమ్మని.... భవిష్యత్తులో కూడా. తను పుట్టింటికి వస్తానని కలలు కనొద్దని... స్వర్గాన్ని వదులుకొని నరకంలోకి రావటం తనకసలు ఇష్టమే లేదని.... ప్రియ తన అత్తమామలు భర్త వింటుండగా చాలాసార్లు కబురు పంపింది.


ఆ రోజు అప్పుడే వచ్చిన లెటరు అందుకొని చదివి అందరూ చూస్తుండగా చింపేసింది ప్రియ!

"ఏమిటమ్మా, ఏం చదవకుండా అలా చింపేసావు." అడిగారు ఆమె అత్తమామలు. భర్త చిత్రంగా చూస్తుండిపోయాడు.

"మీరు చదివేది కాదు ఈ లెటరు. అయినా ప్రతిసారి ఈ లెటర్లెందుకు చెప్పండి. కాపురం వదిలేసి నాకు మాత్రం వెళ్ళడానికి ఖాళీయా. మామయ్యగారూ, మీ వియ్యంకుడు గారు ఈ లెటరు రాసారు. పండక్కి నన్నూ, మీ అబ్బాయిగారినీ రమ్మని. మాకేం ఇక్కడ పనుల్లేవా? వెళ్ళడానికి నాకసలు ఇష్టం లేదు. అందుకనే చింపేసాను." అంటూ చెప్పింది ప్రియ.

"చూడమ్మా ప్రియా... నా బంగారు కోడలా, అయిందేదో అయిపోయిందిగా. పెళ్ళయి సంవత్సరం దాటిందిగా. పోనీ.... నువ్వు వెళ్ళిరా అమ్మా ఒకసారి." ప్రియ అత్తగారు ప్రియకు జడవేస్తూ అంది.

"వెళ్ళమ్మా... నువు మా ఇంట్లో మాతో కలసిపోయిన పిల్లదానివైపోయావు. తల్లీతండ్రిని వదిలేస్తే ఏం బాగుంటుంది చెప్పు. లోకం మమ్మల్ని ఆడిపోసుకుంటుదేమో.... చుట్టపు చూపుగా ఒకసారి వెళ్ళి వచ్చేయమ్మా పోనీ...." ప్రియ మామగారు అన్నారు.



### తాగితే తప్పేముంది?

బిపాసాబసు చాల అల్లరి పిల్ల మనసులో మాటని స్పష్టంగా చెప్పే అమ్మాయి. తను ఎవరికీ భయపడదు. బాయ్ ఫ్రెండ్స్‌తో కలసి ఎంజాయ్ చేస్తుంటుంది. కేండిల్ లైట్ డిన్నర్స్‌లో పాల్గొంటుంది. బాయ్‌ఫ్రెండ్స్‌తో పబ్లిగ్గా డ్రింక్ చేస్తుంది.

(అవును మరి తాగితే తప్పేముంది?)

## ఎందుకు?!?

మనో సౌందర్యం లేని రూపమెందుకు?
వెలుగు ఇవ్వని దీపమెందుకు?
అనురాగం లేని బంధమెందుకు?
సువాసన లేని పుష్పమెందుకు?
సహకారం లేని స్నేహమెందుకు?
మానవత్వం లేని మంచితనమెందుకు?
సహనం లేని బ్రతుకు ఎందుకు?
గమ్యం లేని మార్గమెందుకు?
ఉద్దేశ్యం లేని కార్యం ఎందుకు?!

- రోషన్ మొగల్

"నేను ఒంటరిగా ఎప్పుడైనా గుడికైనా వెళ్ళానా చెప్పండి."

"పోనీ అబ్బాయిని తీసుకెళ్ళు. ఏరా.... మీ ఆవిడకూడా మీ మామగారింటికి వెళ్ళి రాకూడదూ...."

"అలాగే అమ్మా మీరు చెప్తే నేనెందుకు చేయను." ప్రియ భర్త మాటలవి.

ప్రియ అందరివైపూ ఆశ్చర్యంగా చూసింది ఒక్కక్షణం!?

"నా కిష్టం లేదు. మీరంతా బలవంత పెడుతున్నారంతే. అయినా పెద్దలు అత్తయగారూ, మామయ్యగారూ రాకుండా నేవెళ్ళనంటే వెళ్ళను. నాకేంటో భయంగా ఉంది బాబు...."

"చిత్రంగా ఉంది కోడలా. అది నీకు అమ్మగారిల్లు కాని మాకు కాదుగా."

"అలాగైతే నేనసలు వెళ్ళను. నన్ను కాదూ కూడదని పంపకండి బాబు."

"పోనీ లేవే.... మన కోడలు పిల్ల కూడా ఆనందంగా ఉండాలిగా. మనమే ఓ మెట్టు దిగి మన కొత్త 'టాటా సుమో' మీద సరదాగా వెళ్ళి వచ్చేద్దాం.

"మీరేదంటే అదే పండక్కి వెళ్ళడానికి అన్నీ రెడీ చేస్తాను." ప్రియ అత్తగారు కోడలువైపు చూసి ఆనందంగా నవ్వుతూ అంది.

✧ ✧ ✧

పండుగ రోజు.... ప్రియ భర్త అత్తమామలతో పుట్టిల్లు చేరింది. 'టాటా సుమో' అలజడికి రాజయ్య కుటుంబం ఇంట్లోంచి బైటకొచ్చి దృశ్యం చూసి కలో నిజమో తెలియని స్థితిలో పడిపోయారు. ఆ రోజు పెళ్ళిలో జరిగిన అల్లర్లను బట్టి 'జీవితంలో మీ గడప తొక్కం' అని ప్రతిజ్ఞ చేసిన వియ్యంకుడు. వీపరాలు - అల్లుడు ఎలా వస్తున్నారిపుడు? తను ఎన్నిసార్లు అమ్మాయిని పంపమని లెటరు రాసినా... మనుషులను పంపినా పెళ్ళయిన సంవత్సరంగా పంపని వాళ్ళు తమంత తామే ఎలా వచ్చారిపుడు?! రాజయ్యకు విషయం అర్థం కాక అలా వుండిపోయాడు.

"బావగారూ, మేం వస్తుంటే స్వాగతం చెప్పకుండా ఏమిటలా ఉండిపోయారు. ఇది కాలచక్రంలో జరుగుతున్న నిజమండీ! కలకాదు! అవును ఇద్దరు మనుషులే కలవలేని ఈ రోజుల్లో మగపెళ్ళివారికీ ఆడ పెళ్లివారికీ ఎక్కడ చూసిన అస్సలు పడటం లేదు. ద్వేషాలు.... పంతాలు.... పగలు! ఆ రోజు పెళ్ళిలో జరిగిన వ్యవహారాలని బట్టి మనకుటుంబాలు శాశ్వతంగా విడిపోవాలి. మనస్పర్థలతోనే మనమంతా పెళ్ళి పూర్తి చేసుకున్నాంకదా. కాని అలాంటి వన్నీ పోగొట్టి మన రెండు కుటుంబాలను ఏకం చేసిన మీ అమ్మాయి 'ప్రియ' మా ఇంటి కోడలు కావటం మాకు గర్వకారణం బావగారూ!" ప్రియ మామగారు ఆనందంగా చెప్పారు... అందరికీ స్వీట్లు అందిస్తూ.

రాజయ్య కుటుంబంలో అందరికీ కాస్త చలనం వచ్చింది.

"మాలో కోపాన్ని పోయేలా చేసి మమ్మల్నే ఇక్కడకు రప్పించిన మా కోడలు 'ప్రియ' మీ కూతురు అయినందుకు మీరు గర్వించాలి వదినగారూ!" ప్రియ అత్తగారు ఆడవాళ్ళు అందరికీ పళ్ళు అందిస్తూ అంది.

"నేను మీకు దూరమయ్యానని మీరు బాధపడిన బాధకన్నా.... మీరు నాకు దూరం అయ్యారని నేను పడ్డ 'కనబడని' నరకవేదన కొన్ని కోట్ల రెట్లు ఎక్కువ. అన్నట్టువిపించింది ఆమె చూపు మిగిలిన అందరికీ.

తన భర్తని దగ్గర చేసుకోవటంతో పాటు.... రెండు కుటుంబాల కలయిక కోసం అత్తారింటి బాటలో..... నడుస్తూ.... వాళ్ళాశిస్తున్నట్లు తన పుట్టిల్లు వారిని 'అవమానించి'.... వాళ్ళకి తాత్కాలిక ఆనందం కలిగించి..... అలా అలా చివరికి అత్తింటి వారిని ప్రసన్నం చేసుకొని.... వాళ్ళ ఆదరణ, ప్రేమ పొందటం కోసం... తనకు తెలిసిన సూత్రాల నటనతో గత సంవత్సరంగా ప్రియ అనుభవించిన బాధ.... ఆమె 'ప్రేమ' చూపులో కనిపించింది ఆమె వాళ్ళందరికీ.

ఆమె రెండు కుటుంబాల కలయిక కోసం పాటుపడిన 'వంతెన'లా కనిపించింది అందరికీ! ఆమె మానసికంకా ఎదగటాన్ని గ్రహించిన ఆమె కుటుంబ సభ్యులందరూ ఆమెతో పాటు వచ్చిన వారందరినీ ఆనందంగా ఆహ్వానించి లోపలకు తీసుకెళ్ళారు.

విందులు.... వినోదాలు.....!!

రెండు రోజుల వరకూ 'టాటా సుమో' ఇంజన్ స్టార్ట్ చెయ్యనేలేదు.

రాజయ్య సంతోషంగా ఫోన్ రిసీవర్ అందుకొని నెంబర్ డయల్ చేసి "హలో మా అమ్మాయి కాపురం బాగుపడింది...." అన్నాడు.

అవతలి వ్యక్తి....

"రామకోటి!!"

